VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం16 జూలై 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 354

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

2లో..



2లో..

## కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం

ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ



2లో..



2లో..

# జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్

నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

బనకచర్లపై ఏపి ప్రభుత్వం పట్టు

తెలంగాణ లేఖతో సమస్య జలవివాదాలు

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల్ర సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది.

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న (బుధవారం) సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తిభవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది.





## ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదని ఆయన అన్నారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దామని, సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు భట్టి విక్రమార్క. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కీ వందేళ్ల పైగా అనుభవం ఉందని, హైదరాబాద్ నగరం ఒక వర్తక నగరం నుంచి ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ ముందు నడిచిందన్నారు.



2లో..

మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో రాష్ట్ర అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సహకరించాలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐకర్ బయాలజిక్స్ కొత్త యూనిట్‌కు శంకుస్థాపన

## చైనా ప్లస్ వన్‌గా తెలంగాణ

"రాబోయే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యాచరణను అమలు చేస్తున్నాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను అభివృద్ధి చేయాలని కృషిచేస్తున్నాం. అందుకనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. చైనా ప్లస్ వన్‌గా తెలంగాణను తీర్చిదిద్దనున్నాం. ప్రపంచ దేశాలన్నీ కూడా భారత్ వైపు చూస్తున్నాయి.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

హైదరాబాద్:తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు.





2లో..

## అసెంబ్లీ ఆవరణలో ఆషాడబోనాలు

బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్

## త్వరలో 14,500 అంగన్వాడీ పోస్టుల భర్తీ.

స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వెల్లడి.

సమన్వయంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం కావలనీ ఆదేశం.

కామారెడ్డి జిల్లాస్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష.



2లో..

# బిసిల్లో ముస్లింలకు చోటు తగదు



### దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది: బండి

కరీంనగర్:తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు.

బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్ర ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.

వేగుచుక్క

# వయోవృద్ధులను వేధించటం ప్రభుత్వానికి తగదు.

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్.**

**సమస్యల పరిష్కరించాలని ధర్నా.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 15:**



వయోవృద్ధులను వేధించటం ప్రభుత్వానికి తగదనీ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం పాత కలెక్టరేట్ వద్ద సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా జరిగింది. ఈ ధర్నా ను జిల్లా రిజిస్ట్రేషన్ రిటైర్డ్ అధికారి గంటా నరేందర్ ప్రారంభిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ఇవ్వవలసిన డిఏలను, ఇవ్వకుండా, 40 సంవత్సరాలకు పైగా ప్రభుత్వానికి, ప్రజలకు సేవ అందించిన ఉద్యోగులకు ఉచిత వైద్యాన్ని అందించే పరిస్థితి ప్రభుత్వానికి లేదని అన్నారు. ఇది సంక్షేమ రాజ్యం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ ధర్నాకు అధ్యక్షత వహించిన యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ మాట్లాడుతూ, పిఆర్ సి అనేది చట్టబద్ధంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాలని, కానీ ప్రభుత్వం 8 సంవత్సరాలు దాటినా దాని గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. దీనికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ రివిజన్ అనేది పాత పెన్షనర్లకు జరగదని చట్టం తీసుకొచ్చిందని, ఇంత దుర్మార్గమైన పనికి కేంద్ర ప్రభుత్వం పాల్పడటం శోచనీయమని అన్నారునగదు రహిత వైద్యం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో అనుమతించాలని నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెటింగ్, లైబ్రరీ, కార్పొరేషన్లకి సంబంధించిన రిటైర్డ్ ఉద్యోగులకు ట్రెజరీ నుండి పెన్షన్ చెల్లించాలని మార్కెట్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు బన్సీలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి, నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లావు వీరయ్య, పురుషోత్తం, వెంకట్రావు బాబా గౌడ్, సాంబ శివరావు, శ్రీధర్, శంతన్, తదితరులు పాల్గొన్నారు. సిర్ప లింగయ్యఆలపించిన పాటలు అందరినీ అలరించాయి. తదనంతరం జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన మెమొరండాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జార్జ్, దీన సుజన, పుష్ప వల్లి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 14,500 అంగన్వాడీ పోస్టుల భర్తీ.

**వేగుచుక్క న్యూస్,కామారెడ్డి, జులై 15:**



ప్రభుత్వం త్వరలో 14,500 అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయనున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లాలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు లతో కలిసి జిల్లాస్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, వానాకాలంలో దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు త్వరగా వ్యాపించే అవకాశం ఉందని, దీన్ని అరికట్టడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాలు మరియు పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని, త్రాగునీరు కలుషితమైతే డయేరియా వ్యాపిస్తుందని త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లను సరి చూసుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగునీటి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని, ఈ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి అందులో జిల్లా మండల స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను చేర్చి పర్యవేక్షించాలని అన్నారు. ప్రతివారం రెండుసార్లు డ్రైడేగ నిర్వహించాలని అన్నారు. దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జిల్లా లోపల వేరే వేరే ప్రాంతాల్లో సర్దుబాటు చేయాలని అన్నారు. హై రిస్క్ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర మందులు, పాముకాటు, కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని అన్నారు. ఎల్లారెడ్డి ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ను కేటాయించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా మాట్లాడుతాననీ అన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇకనుండి పరుగేట్టాలని అన్నారు.**

ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందుగా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణం కొనసాగిన కొద్దీ అందించే పేమెంట్ పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఇసుక సరఫరాకు ఒక సిస్టమ్ ఏర్పాటు చేసుకువాలన్నారు. ఇసుక రవాణకు ట్రాక్టర్ చార్జీలు లబ్ధిదారులకు భారం కాకుండా అధికారులు ఫిక్స్ చెయ్యాలన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లు కట్టని వారు ఎందుకు కట్టడం లేదో జిల్లాలో 5 రోజులు ప్రత్యేక డ్రైవ్ చేసి తెలుసుకోవాలన్నారు.**

ప్రభుత్వంను నమ్ముకొని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. అదికారులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా మంజూరై టెండర్ స్థాయిలో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలని, ఇందిరా మహిళా శక్తి భవనం నవంబర్ లో ప్రారంభించేలా డే అండ్ నైట్ పని చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాలరాజు, జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర, జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా ప్లస్ వన్‌గా తెలంగాణ

హైదరాబాద్: "మేము కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పోటీపడడం లేదు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నాం. 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం శామీర్‌పేటలోని జీనోమ్ వ్యాలీలో 'ఐకర్ బయాలజిక్స్' కొత్త యూనిట్ భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొత్త యూనిట్ శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "రాబోయే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యాచరణను అమలు చేస్తున్నాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను అభివృద్ధి చేయాలని కృషిచేస్తున్నాం. అందుకనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. చైనా ప్లస్ వన్‌గా తెలంగాణను తీర్చిదిద్దనున్నాం. ప్రపంచ దేశాలన్నీ కూడా భారత్ వైపు చూస్తున్నాయి. దేశంలోనూ తెలంగాణను పెట్టుబడుల్లో అగ్రభాగాన నిలపాలన్నది మా లక్ష్యం. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని కోరుతున్నా. ఫార్మా, లైఫ్‌సైన్సెస్, ఐటీ, ఈవీ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు మా ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని మాట ఇస్తున్నా.



ఐకర్ బయాలజిక్స్ కొత్త యూనిట్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్‌బాబు, సంస్థ ప్రతినిధులు

**ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదు...**

2000 సంవత్సరంలో ప్రారంభించిన జీనోమ్ వ్యాలీ కారణంగా.. 25 ఏళ్లలో ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. ఇక్కడ స్థాపించిన పరిశ్రమలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తలు అహర్నిశలు కృషిచేయడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచంలోనే ఒక గుర్తింపు లభించింది. దేశంలోనే వ్యాక్సిన్ ఉత్పత్తిలో 33 శాతం, బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి అవుతున్నాయంటే.. ఇక్కడి పారిశ్రామికవేత్తలు ఎంత నిబద్ధతతో పనిచేస్తున్నారో అర్థమవుతుంది. జీనోమ్ వ్యాలీ నుంచే కొవిడ్ వ్యాక్సిన్లను తయారుచేసి.. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలది. ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదు. పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయి. పరిశ్రమలకు ఇచ్చే అనుమతులు, ప్రోత్సాహకాలు, విధానపరమైన నిర్ణయాల విషయంలో

మా ప్రభుత్వం మరింత సరళంగా ముందుకెళ్తుంది. ఈ దేశంలోకి.. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి వేగంగా పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.3.28 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్

**న్యూఢిల్లీ/హైదరాబాద్:** ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. దిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరఫున వినతిపత్రం అందించింది. ఎస్‌ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు- ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్‌ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు- తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది.ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ పక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్‌ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచాలి.

## కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

న్యూఢిల్లీ: యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు- సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు.

## అసెంబ్లీ ఆవరణలో ఆషాడబోనాలు



### బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్

హైదరాబాద్ శాసనసభ ఆవరణలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఆషాఢ మాసం బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

కాలిఫోర్నియా: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు.

అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

## కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

హైదరాబాద్:ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు.

ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు- ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు- పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం

ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీ ధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.

# మహిళను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం.

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క**

**వేగుచుక్క న్యూస్,కామారెడ్డి, జులై 15:**



మహిళను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క కామారెడ్డి పట్టణంలోని వెలమ సంక్షేమ భవన్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సమాఖ్యకు బ్యాంకు లింకేజీ రుణం 20 కోట్ల 56లక్షల రూపాయల చెక్కును, కామారెడ్డి నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు 5 కోట్ల 28 లక్షల రూపాయల వడ్డీ రాయితీ చెక్కును, లోన్ భీమా కింద 22 లక్షల రూపాయల చెక్కును, ప్రమాద భీమా కింద ముగ్గురు సభ్యుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు రూపాయల చెక్కు ను అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ,
మహిళాశక్తి చాలా గొప్పదని, కోటి మంది మహిళను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు.
మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందినదిగా భావించవచ్చని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారనీ అన్నారు. ఉక్కు మహిళ ఇందిరా పేరుతో ఇందిరా మహిళా శక్తి పథకానికి ఆ పేరు పెట్టారనీ గుర్తుచేశారు. మహిళల ఆర్థిక అభివృద్ధి చెందెందుకు 28000 కోట్ల రూపాయల



వడ్డీలేని రుణాలను గత సంవత్సరం ఇచ్చామనీ,వందల రూపాయల నుండి కోట్ల రూపాయలు సంపాదించే స్థాయికి రాష్ట్రంలోని ఐకెపి మహిళా సంఘాలు అభివృద్ధి చెందాయన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కొరకు సోలార్ విధ్యుత్, పెట్రోల్ పంపు, లాంటి వ్యాపారాలను మహిళ సంఘాలతో ప్రారంభిస్తున్నామనీ వివరించారు. పసుపు వేరే రాష్ట్రాలలో మార్కెటింగ్ చేసే విధంగా జిల్లాలోని మహిళా సంఘాలు ఎదగాలన్నారు.

ఫ్రీగా ప్రయాణించడమే కాకుండా ఆర్టీసీ బస్ లకు ఓనర్లను కూడా మహిళలను చేసామనీ, మహిళా సంఘాలకు గోదాములను కూడా అందించెందుకు ప్రభుత్వం ఆలోచనలో ఉందన్నారు. ప్రభుత్వ బడులలో యూనిఫామ్ కుట్టడం ద్వారా గత సంవత్సరం 30 కోట్లు రూపాయలను మహిళా సంఘాలు అర్జించాయన్నారు. ప్రభుత్వ హాస్టల్ లలో సరుకులు సరఫరా చేసేందుకు మహిళా సంఘాలకు అప్పగించే ఆలోచనలో ప్రభుత్వం ఉందనీ అన్నారు.ప్రభుత్వం మీరు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తోందనీ, మీరు పట్టుదలగ ఎదగాలిక్రమశిక్షణతో మీరు తీర్చే అప్పులు ఆదర్శగా నిలుస్తున్నాయనీ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బంది పడే లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానిలో రుణాలను మహిళా సంఘాల ద్వారా అందిస్తున్నాము.మహిళా సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ప్రమాద భీమా ఇస్తున్నామనీ పేర్కొన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాదనీ, శృజనాత్మాకంగా అలోచించి సొంతగా చిన్న చిన్న వ్యాపారాలు, బృందంగా ఇతర వ్యాపారాలు చేసుకోవాలన్నారు. సంఘం సభ్యులకు కష్టకాలంలో ఓదార్పు, ఆర్థిక భరోసా ఇస్తదనీ,
మహిళలందరు సభ్యులుగా చేరాలన్నారు.
ఎవరిమీద ఆధార పడకుండా బ్యాంక్ లింకేజి రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారావేత్తలుగా ఎదగాలన్నారు.

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ...**

మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలను అందిస్తుంది.
అర్హులకు వారం రోజుల్లో రేషన్ కార్డులను అందిస్తాం. మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించినందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాల కోసం సోలార్ యూనిట్, పెట్రోల్ బంక్ ప్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలో మహిళ శక్తి సంఘం భవన నిర్మాణం జరుగుతుంది. జిల్లాలో మహిళా సంఘాలకు అత్యధిక రుణాలు అందించి రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నాగన్న బావి నమూనాతో సిల్వర్ పిలిగ్రిలో ప్రత్యేకంగా చేయించిన జ్ఞాపికను మంత్రికి అందజేసి సన్మానించారు. ప్రత్యేకంగా రూపొందించిన గజమాల, కిరీటముతో మంత్రిని జిల్లా మహిళా సమాఖ్య ప్రత్యేకంగా సన్మానించింది. అనంతరం మంత్రివర్యులు మహిళా సంఘాల సభ్యులతో గ్రూప్ ఫోటో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బాలరాజు, సెర్ఫ్ సీఈఓ నగేష్, డిఆర్డిఓ సురేందర్, అధికారులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సిగాచి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి.

## బాధిత కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.

## కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూలై 15:**

సిగాచి పరిశ్రమ బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి, జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎం. సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎన్. దాసు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు హన్మండ్లు లు మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరిందని, వీరితోపాటు తీవ్రంగా గాయపడిన కార్మికుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదానికి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలన్నిటిలో పరిశ్రమల శాఖ మిగతా సంబంధిత శాఖల సహకారంతో తనిఖీలు చేపట్టాలన్నారు. కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు, ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలన్నారు. వలస కార్మిక చట్టం అమలుపై సమీక్ష చేయాలన్నారు. వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు, వారి కుటుంబాలకు నివాస ఇతర మౌలిక సదుపాయాలు యాజమాన్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పరిశ్రమల శాఖను డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని, చేతులు దులుపుకునే ప్రయత్నాలు చేస్తే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్కెవి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి. రాజేశ్వర్, కోశాధికారి సాయరెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, రఫీయుద్దీన్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జీ.భూమయ్య, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, సహాయ కార్యదర్శి శివకుమార్ ఏఐసిసిటియు జిల్లా అధ్యక్షులు ఖాజామొయినుద్దీన్ వివిధ సంఘాల నాయకులు గణేష్, విగ్నేష్, సాయిబాబా, గంగాధర్, భారతి, సురేష్ గంగారం తదితరులు పాల్గొన్నారు.

# టీయూ స్నాతకోత్సవనికి ఏర్పాట్లు పూర్తి.



- వైస్ ఛాన్సలర్ టి. యాదగిరి రావు.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, జులై 15:**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకంగా బుధవారం జరిగే రెండవ స్నాకోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు తెలిపారు. స్నాతకోత్సవ జరిగే ప్రాంగణంలో మంగళవారం స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందం, బాంబు డిస్పోజల్ టీం అధికారులు నిశితంగా పరిశీలించినారు.
అనంతరం ఏడవ పటాలపు గాడ్ ఆఫ్ హెూనర్ టీం మరియు బ్యాండ్ టీం ఆర్ఎస్ఐ కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైస్ ఛాన్సలర్ ప్రో" టి. యాదగిరిరావుకి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య గౌరవ వందనం సమర్పించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. యాదగిరి, కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్ కుమార్ లతో డీన్స్ తో కలిపి మాక్ సెషన్ నిర్వహించారు.
మాకు డ్రిల్ కార్యక్రమంలో రిసెప్షన్ కమిటీ, డయాస్ కమిటీ, సీటింగ్ ఏర్పాటు కమిటీ, సెనేట్ కమిటీ, ప్రింటింగ్ కమిటీ, హాస్పిటాలిటి కమిటీ, ఎంట్రీ అండ్ రెగ్యులేషన్ కమిటీ, ప్రెస్ సెండ్ మీడియా కమిటీ, ట్రాన్స్పోర్టేషన్ కమిటీ, డిస్ట్రిబ్యూషన్ కమిటీ, డిసిప్లిన్ కమిటీ, గోల్డ్ మెడల్స్ నిర్వహణ కమిటీ, క్యాంపస్ రిజర్వేషన్ కమిటీ కన్వీనర్లు ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ ఆంజనేయులు, ప్రొఫెసర్ కె రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్
డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ నాగరాజు పాత, పిఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాల వద్ద ఎబివిపి ఆందోళన.

- అక్రమంగా పుస్తకాలు అమ్మడంపై ఆగ్రహం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 15:**




నగరంలోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో అక్రమంగా పాఠ్యపుస్తకాల విక్రయాలపై ఏబీవీపీ మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అక్రమంగా పుస్తకాలు అమ్మడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బుక్స్, యూనిఫామ్స్ పేరిట విద్యను వ్యాపారంగా మారుస్తు పేద మధ్యతరగతి విద్యార్థుల కుటుంబాలకు వారి తల్లిదండ్రులకు ఇబ్బందులకు గురి చేస్తున్నరని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్ట రాజ్యాంగ అమ్ముతున్న ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ గుర్తింపు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందూరు జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, శ్రీశాంత్, నవీన్, మున్నా, శివ, సందీప్, యశ్వంత్, త్రిశాంత్, అజిత్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల జాతర..



**వేగుచుక్క న్యూస్: నిజామాబాద్**


నగరంలోని వివేకానంద కాలనీలో మంగళవారం సాయంత్రం శ్రీ కార్యసిద్ధి రేణుక ఎల్లమ్మ స్వయంభు మనసాదేవి మందిరములో బోనాలు జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ గుజ్జ రాజేశ్వరి ఆద్వర్యంలో మహిళలు అమ్మవారికి ఒడిబియ్యాలు సమర్పించి, బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు విజయ, లక్ష్మి, సరస్వతి, భూలక్ష్మి, గౌరమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో స్థానిక సంబరం

హైదరాబాద్: స్థానిక ఎన్నికల సమరంపై కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. బిసి రిజర్వేషన్లు తమను గట్టెక్కిస్తాయని చాలామంది భావిస్తున్నారు. గ్రామస్థాయిలో బిసి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ జెండా పట్టుకుని ఊరేగుతున్నారు. గ్రామాల్లో ఇంకా బిఆర్ఎస్ పార్టీ కేడర్ బలంగా ఉండగా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవడం వంటి పరిణామాలతో స్థానిక ఎన్నికల పోరాటం హోరాహోరీగా ఉండనుంది. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామనే అంశంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుంది. రిజర్వేషన్లతో పాటు రైతులకు రుణమాఫీ, రైతుభరోసా వంటి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటోంది. కేడర్ కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. గ్రామాల్లో ఇప్పటికే ఎవరు దేనికి పోటీ చేస్తున్నారో ఖరారు చేసేసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు మాత్రం పోటీ విపరీతంగా పెరిగింది. అలాగే బీఆర్ఎస్ తమకున్న కేడర్, గతంలో చేసిన పనులు, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని అభిప్రాయపడుతోంది.

# టీఎన్జీఓల ఆధ్వర్యంలో "మహా బోనాలు"





**నవదుర్గమాత ఆలయంలో ఘనంగా ఆ పూజలు.**

**పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఉద్యోగులు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 15:**

టిఎన్జీవో ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ నవదుర్గ మాత ఆలయంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన మంగళవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవానికి నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య, అఖిలభారత ఉద్యోగ సమాఖ్య ఉపాధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం బోనాలను పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల శ్రీ నవదుర్గ మాత ఆలయం



నందు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూనే, కుల మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా ఆషాడ మాస బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, ఉద్యోగులందరికీ ఆ జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సవాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగా ఉండేలా చల్లంగా చూడాలని కోరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేగుచుక్క







# రామాయణ బడ్జెట్ నాలువేల కోట్లు

**సంచలన వివరాలు వెల్లడించిన నిర్మాత**

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు- చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. మేం ఈ సినిమా కోసం నిధులు సమకూర్చుకుంటున్నాం. ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఏడు సంవత్సరాల క్రితమే మేం దీని పనులు ప్రారంభించాం. కొవిడ్ తర్వాత దీన్ని ప్రారంభించినప్పుడు ప్రజలు నన్ను పిచ్చివాడిని అనుకున్నారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినప్పుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్ మల్హోత్రా. 'రామాయణ' ప్రాజెక్ట్‌తో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందన్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా బడ్జెట్‌పై ఎన్నో ఊహాగానాలు వచ్చాయి. రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తర్వాత రూ.1600 కోట్లని.. మొదటిభాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు వాటన్నిటికీ చెక్ పెడుతూ నిర్మాతే అధికారికంగా దీని బడ్జెట్‌ను రివీల్ చేయడం వైరల్‌గా మారింది. ఇక ఇందులో ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.



# హరిహరవీరమల్లు పార్ట్-2 మరింత పవర్‌ఫుల్

ప్రమోషన్లలో పాల్గొంటున్న నిధి అగర్వాల్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రం 'హరి హర వీరమల్లు'జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడింది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్, 'హరి హర వీరమల్లు'తో పాటు- పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రూపొందించాలనుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది. నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో పార్ట్ 1 హిట్ అయితేనే పార్ట్ 2పై క్లారిటీ- వచ్చే అవకాశం ఉంది.ఏఎం రత్నం నిర్మాణంలో, క్రిష్ మరియు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.



# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ పౌరాణిక చిత్రం

**ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాగవంశీ**

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినీ కెరీర్‌లో దూసుకుపోతున్నాడు. గతేడాది దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ మరికొన్ని రోజుల్లో వార్ 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లోనూ తన సత్తా చాటనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్-టైనర్ ఒకటి చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. దీనికోసం ఎన్టీఆర్ బరువు కూడా చాలా తగ్గాడు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మైథాలాజికల్ మూవీగా రానున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించబోతున్నాడు. సుబ్రహ్మణ్య స్వామి కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ విషయాల గురించి పంచుకున్నాడు నాగవంశీ. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమా లాంఛింగ్‌తో పాటు శరవేగంగా షూటింగ్ ఉంటుంది. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మొదలవుతుందని తెలిపాడు.



# జానకి వర్సెస్ కేరళ పేరు మార్పు

మలయాళంలో అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన కోర్ట్‌రూమ్ డ్రామా చిత్రం జానకి వర్సెస్ కేరళ టైటిల్ చుట్టూ నెలకొన్న వివాదం చివరకు ముగిసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సూచనలతో మేకర్స్ - టైటిల్ మార్చేందుకు అంగీకరించారు. 'జానకి వర్సెస్ కేరళ' అనే టైటిల్ రాష్ట్రాన్ని లక్ష్యం చేస్తుందని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టైటిల్ మార్పును సూచించగా, దాన్ని నిర్మాతలు ఆమోదించారు. దీంతో సినిమా కొత్త టైటిల్‌గా 'జానకి వి స్టేట్ ఆఫ్ కేరళ' ను ఫిక్స్ చేశారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలైంది. ఇందులో కథానాయిక జానకి విద్యాదరన్ (అనుపమ పరమేశ్వరన్) పై జరిగే లైంగిక దాడి, ఆ తర్వాత ఆమె న్యాయానికి కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా కనిపిస్తుంది.

## చిత్ర పరిశ్రమపై సెటైరికల్

# మూవీ ఫంకీ



విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫంకీ' సినిమా గురించి కీలక విషయాలను వెల్లడించారు నిర్మాత నాగవంశీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుందని ఇందులో విశ్వక్ దర్శకుడి పాత్రలో కనిపించబోతున్నారని విశ్వక్ తెలిపాడు. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాలో తమిళ నటి కాయడు లోహర్ కథానాయికగా నటిస్తుండగా.. ప్రస్తుతం ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నామని నాగవంశీ తెలిపాడు. ఫంకీలో ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని నాగవంశీ అన్నారు. ఈ సినిమా విశ్వక్ సేన్ కెరీర్‌కు, అలాగే దర్శకుడు కేవీ అనుదీప్‌కు చాలా ముఖ్యమైన చిత్రంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కుబేరనుంచి శంకరా సాంగ్ విడుదల

జూన్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చి, ప్రేక్షకాదరణ పొందిన సినిమాల్లో 'కుబేర' ఒకటి. నాగార్జున , ధనుష్ , రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ఈ నెల 18 నుంచి ఓటీటీ- 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో.. చిత్ర బృందం ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్‌లు ఇస్తోంది. ఈ సినిమాలోని సాంగ్స్ ఫుల్ వీడియోలను రిలీజ్ చేస్తోంది. 'నాది నాది నాదే ఈ లోకమంతా' వీడియో సోమవారం విడుదల కాగా.. 'శంకరా' వీడియో సాంగ్ మంగళవారం విడుదలైంది.

